కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం, 16 జూలై 2024
సంపుటి: 14, సంచిక: 102, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కాంగ్రెస్‌లో చేరిన భారాసా ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే గూడెంను శాలువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్**



02

## రామసేతు వంతెన నిజమైనదే

**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ**



02

## రేషన్ కార్డు ఆధారంగా...
# రైతు రుణమాఫీ

రైతు రుణ,మాఫీకి మార్గదర్శకాలు విడుదల

రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు



*హైదరాబాద్ జూలై15(నిఘా న్యూస్):* పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ మిగతా2లో..

## నిజమైన రైతులకు
# అందని భరోసా

ప్రతిపైసా ప్రజాశ్రేయస్సు కోసమే ఖర్చు

అందరి అభిప్రాయాలను తెలుసుకొని అసెంబ్లీలో చర్చిస్తాం

రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భట్టి



*వరంగల్ జూలై15(నిఘా న్యూస్):* రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చ పెడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆగస్టు నాటికి రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించేందుకు సీఎం యత్నిస్తున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, కొండా సురేఖ ఈ కార్యక్రమానికి మిగతా2లో..




# ఏపీలో ల్యాండ్... గ్రాబింగ్ యాక్ట్

**పంచభూతాలను దోచేసిన జగన్ ప్రభుత్వం**

**కబ్జాలు చేయలేదని ఆరోపణలు ఉన్న వ్యక్తులు రుజువు చేసుకోవాలి**

ఎవరి భూమి అయినా 22ఏ ఆక్ట్‌తో దోచేశారు

ధర్మవరంలో మార్నింగ్ వాక్ పేరుతో దోచేశారు

హౌస్ సైట్స్ పేరుతో తిరుపతిలో మఠం భూములను కొల్లగొట్టారు


చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

గనుల శాఖపై శ్వేతపత్రం విడుదల



**అమరావతి జూలై15(నిఘా న్యూస్):** సహజ వనరులైన భూములు, గనులు, అటవీ సంపదపై కూటమి ప్రభుత్వం సోమవారం శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి ఆఫీసుల పేరుతో కొట్టేశారన్నారు. చివరకు ల్యాండ్‌ను ఎవ్వరిని అడగకుండా దోచేసేందుకు ఓ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తెచ్చారని మండిపడ్డారు. గనుల శాఖపై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. విశాఖపట్నంలో ఇచ్చిన రామానాయుడు స్టూడియోను రెసిడెన్సియల్ అని చూపించి కొట్టేయాలని చూశారన్నారు. చివరకు సుప్రీకోర్టుకు వెళ్లారన్నారు. హయగ్రీవ భూములు అప్పటి స్థానిక ఎంపీ, శారధాపీఠం, షాహీ హియరింగ్ కాలనీల పేరుతో కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దస్పల్లా భూములు బలవంతంగా ట్విస్ట్ చేసి అక్కడ భూములు కొట్టేసి నిర్మాణాలు చేశారన్నారు. ఎంవీవీ, ఎంవీకే హౌసింగ్ పేరుతో అసంబద్ధమైన మిగతా2లో..

## డ్రగ్స్ కేసులో... రకుల్ ప్రీత్ సోదరుడి అరెస్టు



**హైదరాబాద్ జూలై15(నిఘా న్యూస్):** హైదరాబాద్‌లో సోమవారం మధ్యాహ్నం జరిగిన ఆపరేషన్‌లో ఐదుగుర్ని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి డ్రగ్స్ సీజ్ చేయడంతో పాటు నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకున్న వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుని టెస్టులు జరిపారు. వీరిలో అమన్ ప్రీత్ సింగ్ సహా ఐదుగురికి పాజిటివ్ గా తేలింది. అమన్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అని ఈ డ్రగ్స్ కేసు తెలంగాణలో సంచలనం రేపుతోంది. టాలీవుడ్ కు లింక్స్ ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ గురించి తెలిసినా, ఏమైనా అనుమానం వచ్చినా 8712671111 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. బాధ్యత గల పౌరులుగా మిగతా2లో..



## పూరి భాండాగారంలోనికి ప్రవేశం

**పాముల కాపలా అబద్ధం అన్న న్యాయమూర్తి**

**ఆభరణాల తరలింపునకు మరో రోజు నిర్ణయం**

**పూరీ జూలై15(నిఘా న్యూస్):** ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీక్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు ఆదివారం తెరిచారు. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తోన్న వేళ 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామివారికి చెందిన విలువైన వస్తువుల్ని లెక్కించేందుకు 11మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగలగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని మిగతా2లో..

## సచివాలయాన్ని... ముట్టడించిన బీసీ జన సభ

**ఆర్ఎన్ రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్**

**అరెస్టులను ఖండించిన కెటిఆర్**



**హైదరాబాద్ జూలై15(నిఘా న్యూస్):** తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి మిగతా2లో..



## రాజ్యసభలో తగ్గిన బిజెపి బలం

**20 స్థానాలు ఖాళీ.. ఈ యేడే ఎన్నికల నిర్వహణ**

**న్యూఢిల్లీ జూలై15(నిఘా న్యూస్):** ప్రస్తుతానికి రాజ్యసభలో మొత్తం 20 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 11 మంది ఎన్నికైన సభ్యుల స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఈ ఏడాదే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వీటిలో మహారాష్ట్ర, అసోం, బీహార్‌లలో 2, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, త్రిపురలలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని కూటమి అసోం, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపురలలో 7 సీట్లు గెలిచే మిగతా2లో..

## ఏపీలో అక్రమ ఇసుకపై సుప్రీం విచారణ



ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్

ఆగస్ట్2 వరకు విచారణ వాయిదా

*న్యూఢిల్లీ జూలై15(నిఘా న్యూస్):* ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై మిగతా2లో..

## ఆదివాసీ... అధికారిణితో సంబంధం లేదు



తనపై బురదజల్లే వారిని వదిలిపెట్టం

త్వరలో సొంత మీడియా ప్రారంభిస్తా

మీడియా ప్రతినిధుల తీరుపై విజయసాయి మండిపాటు

*విశాఖపట్నం జూలై15(నిఘా న్యూస్):* క్రమపద్ధతిలో తనపై కుట్రలు చేస్తున్నారని వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఆరోపించారు. కొన్ని వీరీడియా ఛానళ్లు, ఆదివాసీ మహిళా అధికారిణితో సంబంధాలు అంటగట్టి అవాస్తవాలను ప్రసారం చేశాయన్నారు. నిరాధార ఆరోపణలు చేశారని ఆక్షేపించారు. పలువురు మీడియా ప్రతినిధులను పేరు పెట్టి హెచ్చరించారు. ఆయా ఛానళ్లపై ఫిర్యాదు మిగతా2లో..

# ఏపీలో ల్యాండ్... గ్రాబింగ్ యాక్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందాలు చేసుకొని కొట్టేశారని ఆరోపించారు. ఒంగోలులో ఎన్నో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తే 77 మందిపై కేసులు పెట్టారన్నారు. ఇది ఇన్వెస్టిగేషన్‌లో ఉందని తెలిపారు. చివరకు తిరుపతిలో సెటిల్మెంట్ ల్యాండ్‌లు, మఠం భూములను 22ఏ ఉపయోగించి కొట్టేశారన్నారు. ఎవ్వరి భూమి అయినా 22ఏ పెట్టి వీరు రిజిష్ట్రేషన్ చేయించుకొని మార్చేశారని తెలిపారు. 982ఎకరాలు పుంగనూరులో అరాచకంగా ఇచ్చేశారన్నారు. రైత్వారీ పట్టాలు ఇచ్చి ఇచ్చేశారని, అది పెద్దిరెడ్డి నియోజకవర్గమని వెల్లడిరచారు. 10 వేల ఎకరాలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ భూములు ఎస్సైన్డ్ ల్యాండ్ పేరుతో లాగేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిరచారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి లెక్కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయట పెడుతున్నారు. ఇందులో భాగంగానే శ్వేతపత్రాలను విడుదల చేస్తున్నారు. తాజాగా సహజ వనరుల్కెన భూములు, గనులు, అటవీ సంపదపై విడుదల చేశారు. స్వయంగా సీఎం చంద్రబాబు పవర్, పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం అవినీతి ద్వారా సహజ వనరులు ఎలా దోచుకుంది. పర్యవరణానికి ఎలాంటి ఇబ్బందులు గురించేసింది. అనే విషయాలను పూసగుచ్చినట్లుగా వివరిస్తున్నారు. గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం సహజవనరులు దోపిడీ చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం అడవులను కూడా ధ్వంసం చేసిందని ఆరోపించారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపద దోపిడీ జరిగిందని, వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంతో దోపిడీ జరిగిందని విమర్శలు చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలు చేశారని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణం పేరుతో వైసీపీ నేతలు దందాలకు దిగారని సీఎం చంద్రబాబు



ఆరోపణలు చేశారు. అవినీతి ద్వారా సహజవనరులు ఎలా దోచు కుంటారు, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు తెస్తారో చూశాం. గత ప్రభుత్వంలో పంచభూతాలను దోపిడి చేశారు. భూములు లిటిగేషన్ తెచ్చి కొట్టేయడం. గతంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసును సైతం ఏర్పాటు చేసి అడవులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. అయితే ఇప్పుడు అడవులను కూడా వైసీపీ నేతలు ధ్వంసం చేశారు. ఇప్పుడు నేను చెప్పే రికార్డులు ఒకవంతు అయితే వాస్తవానికి మూడు, నాలుగు రెట్లు విధ్వంసం జరిగింది. పట్టణప్రాంతాల్లో ఉన్న భూములు అంటే ఉదాహరణకు కావాలి, నెల్లూరు, ధర్మవరంలో కూడా మార్నింగ్ వాక్ పేరుతో దోచేశారు. హౌస్ సైట్స్ పేరుతో ఈ దందాను నడిపించారు. ప్రజాస్వామ్యా నికి గంతలు కట్టి ఆఫీసులు పేరుతో కట్టేశారు. చివరకు ల్యాండ్‌ను ఎవ్వరిని అడకుండా దోచేసేందుకు ఓ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తెచ్చారు‘ అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎవ్వరి భూమి అయినా 22ఏ పెట్టి వీరు రిజిష్ట్రేషన్ చేయించుకొని మార్చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో 982ఎకరాలు పుంగనూరులో అరాచకంగా ఇచ్చేశారు. రైత్వారీ పట్టాలు ఇచ్చి ఇచ్చేశారు. 10వేల ఎకరాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ భూములు అసెన్డ్ ల్యాండ్ పేరుతో ఆక్రమించారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే డిసైడ్ చేస్తారు. వాటికి ఎక్కువ రేటు పెట్టి కొట్టేశారు. ఆవభూములు, ఊరుకు దూరంగా ఉన్న భూములు, పొలాలకు వెళ్లే భూములు, శ్మశానాలు కూడా ఇళ్లనిర్మాణానికి ఇచ్చారు. 361 ఎకరాలు 161 కోట్ల రూపాయలుకు ఇచ్చారు. నివాసయోగ్యం కాని భూములు ఇచ్చారు. 286ఎకరాలను రూ.185కోట్లుకు కొనుగోలు చేశారు. గన్నవరంలో కూడా మార్కెట్ రేట్ల కంటే 5 రెట్లు ఎక్కవ ఇచ్చి దోచేశారు‘ అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అనే ఓ చట్టాన్ని తెస్తున్నాం. ఇందులో నిరూపించుకోవవాల్సిన బాధ్యత గ్రాబర్‌కు ఉంటుంది. గుజరాత్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2020 ల్కెన్స్ లోనే ఈ చట్టం తెస్తాం. మైనింగ్ విషయంలో భారీగా పెనాల్టీ వేసి ఇబ్బందులు పెట్టారు. ఒక్క మైనింగ్ విషయంలోనే రూ.20వేల కోట్లు దోపిడీ చేసి ఉండొచ్చు అయితే అంతకు మించి అవినీతి చేసి ఉంటారు. ఇసుక మైనింగ్‌లో రూ.7వేల కోట్లు, డబ్బులు ఎగ్గొట్టాలని చూస్తున్నారు.ఇప్పుడు కూడా సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసి కేసును ఆగస్టు నెలకు వాయిదా వేసింది. వేయడం, నిబందనలు పాటించకుండా మైనింగ్‌లో దోపిడీ చేశారు. 2016లో ఉచిత ఇసుక ఉండేది నిర్మాణ రంగానికి బూస్టు ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇసుక నియంత్రణ చేసి 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉద్యోగాలు లేకుండా చేశారు. 130మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు‘ అని సీఎం చంద్రబాబు తెలిపారు.


## రాజ్యసభలో తగ్గిన బిజెపి బలం

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉంది. ఇక మహారాష్ట్రలోనూ రెండు స్థానాలు గెలిచే ఛాన్స్ ఉంది. ఈ ఏడు స్థానాలు, నామినేటెడ్ సభ్యులకు తోడు వైసీపీ మద్దతు ఇస్తే ఎన్డీయే కూటమి బిల్లులను గట్టెక్కించుకోగలుగుతుంది. ప్రస్తుత రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 225గా ఉంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బలం 87గా ఉంది. కాంగ్రెస్‌కు 26, తృణమూల్ కాంగ్రెస్‌కు 13, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీలకు చెరో 10 మంది చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఇక ఎన్డీయే, ఇండియా కూటములలో లేని బీఆర్ఎస్ వద్ద నలుగురు, పలువురు స్వతంత్రులు ఉన్నారు. ఎన్డీయే పార్టీల్కెన టీడీపీ, జేడీయూలతో కలిసి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ బలం రాజ్యసభ లోనూ తగ్గింది. నామినేటెడ్ ఎంపీల్కెన రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెఠ్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. అధికార పార్టీ సలహా మేరకు ఈ నలుగురిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. ఆ నలుగురు ప్రధాని మోదీ సారధ్యంలోని ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. శనివారంతో వీరి పదవీకాలం ముగిసిపోవడంతో రాజ్యసభలో బీజేపీ ఎంపీల సంఖ్యాబలం 86కి పడిపోయింది. పర్యవసానంగా మొత్తం 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యాబలం 101కి పడిపోయింది. రాజ్యసభ మెజారిటీ మార్క్ 113 కంటే ఎన్డీయే ఎంపీల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. ఎగువ సభలో సంఖ్యా బలం తగ్గడంతో అధికార ఎన్డీయే కూటమి బిల్లులను ఆమోదం కోసం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉంటుంది. తమిళనాడులోని అన్నాడీఎంకే, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్‌సీపీ వంటి పార్టీలను ఆశ్రయించాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వద్ద 11, అన్నాడీఎంకే వద్ద 4 మంది సభ్యులు ఉన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ జనసేనతో బీజేపీ కలవడంతో వైసీపీ దూరమైనప్పటికీ మళ్లీ ఆ పార్టీని బీజేపీ సంప్రదించాల్సిన పరిస్థితి రావొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా వైసీపీ ఇదే పనిచేసింది. బీజేపీ ప్రభుత్వానికి అనేక బిల్లుల విషయంలో మద్దతు తెలిపింది. కాబట్టి మరోసారి బిల్లుల విషయంలో వైసీపీని బీజేపీ సంప్రదించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారధ్యంలోని బీజేడీ కూడా గతంలో ఇదే విధంగా బీజేపీకి మద్దతు ఇచ్చింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలోనే ఆ పార్టీ ఓడిపోయింది. కాబట్టి ఇప్పుడు బీజేపీకి బీజేడీ సభ్యులు మద్దతు ఇవ్వడం సందేహమేనని చెప్పాలి. బీజేడీ వద్ద 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

## రామసేతు వంతెన నిజమైనదే

**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ**



**శ్రీహరికోట జూలై15(నిఘా న్యూస్):** భారత్, శ్రీలంకల మధ్య రామసేతు వంతెన కాల్పనికం కాదని, నిజమేనని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఐస్‌శాట్ 2 డేటాను వినియోగించి తమిళనాడు లోని ఈ వంతెనకు సంబంధించిన మ్యాప్‌ను విడుదల చేశారు. భారత్, శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కివిరీ ఉండగా, ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 విరీటర్లు ఉన్నట్టు నిర్ధారించారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తల్కెమన్నార్ వాయువ్య దిశ వరకు విస్తరించి ఉంది. దీనిని సున్నపురాతితో నిర్మించినట్టు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## ఏపీలో అక్రమ ఇసుకపై సుప్రీం విచారణ

(మొదటిపేజీ తరువాయి)

అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ విరీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పునఃపరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6 వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు ఆరు వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఆగస్టు 2 కల్లా ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలకు సంబంధించి పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. తదుపరి విచారణను ఆగస్టు 2కు ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది. ఏపీలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ సుప్రీంకోర్టుకు తెలిపారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో విరీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చాయని అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సమయం కోరిందని కోర్టుకు తెలిపారు. నివేదికతో పాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో 7 జిల్లాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేసామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉందని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. మరో ఆరు జిల్లాల్లో సర్వే పూర్తి చేసేందుకు ఆరు వారాల సమయం ఇవ్వాలని కోరారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర పర్యావరణ శాఖ మధ్యంతర నివేదిక్ష÷ల్ చేసింది. ఏపీలో ఇసుక అక్రమాలపై పూర్తి స్థాయి నివేదిక్ష÷ల్ చేస్తామని సుప్రీంకోర్టుకు పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలియజేశారు. ఈ క్రమంలో ఏపీలో ఇసుక అక్రమాలపై విచారణను సుప్రీం ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది. కాగా ఏపీలో ఇసుక అక్రమాలపై గతంలో కూడా సుప్రీం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ప్రతి ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడ జరిగిన అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర కమిటీకి సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలను ఖరారు చేసి గతంలో జేపీ వెంచర్స్‌కు గ్రీన్ ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించిన సంగతి విధితమే.

## కాంగ్రెస్‌లో చేరిన భారాసా ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే గూడెంను శాలువా కప్పి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్**



**హైదరాబాద్ జూలై15(నిఘా న్యూస్):** భారాసకు మరో షాక్ తగిలింది. మరో ఎమ్మెల్యే పార్టీని వీడారు. ఆ పార్టీ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొన్నారు. ఆయనతోపాటు జహీరాబాద్ భారాస ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కూడా హస్తం గూటికి చేరారు. మహిపాల్‌రెడ్డి 2014 నుంచి వరుసగా మూడుసార్లు భారాస నుంచి గెలుపొందారు. ఇప్పటికే భారాస నుంచి కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, కాలేరు యాదయ్య, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, సంజయ్, కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నుంచి పలువురు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

## డ్రగ్స్ కేసులో... రకుల్ ప్రీత్ సోదరుడి అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించి, డ్రగ్స్ లేని సమాజం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కేసు వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాసరావు విరీడియాకు వెల్లడిరచారు. రాజేంద్రనగర్ డీసీపీ మాట్లాడుతూ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, సైబరాబాద్ ఎస్వోటీ, రాజేంద్రనగర్ పరిధిలోని నార్సింగి పోలీసులు ఓ ప్లాట్‌పై రైడ్ చేశారు. డ్రగ్స్ కు సంబంధించి మొత్తం ఐదుగుర్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టైన వారిలో ఇద్దరు నైజీరియన్లు, ఇద్దరు ఇక్కడి వారు ఉన్నారని చెప్పారు. నిందితుల వద్ద నుంచి 199 గ్రాముల కొకైన్ సీజ్ చేసినట్లు తెలిపారు. నైజీరియా వాళ్ల పాస్ పోర్ట్ లతో పాటు వారి వద్ద నుంచి రెండు టూవీలర్లు, మొబైల్స్ సీజ్ చేశారు. ÷%-%గ్స్ రాకెట్ నడిపింది డివైన్ అబుకా సుజి అనే నైజీరియాకు చెందిన వ్యక్తి. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. అతడి అనుచరులు ఓనౌహ లబెస్సింగ్ అలియాస్ జోనా గోమ్స్ అనే మహిళను అరెస్ట్ చేశారు. దూల్ పేటలో డ్రగ్స్ కేసులోనూ అరెస్టై బెయిల్ విరీద విడుదల్కెనట్లు తెలిపారు. ఫేక్ పాస్ పోర్ట్ తయారు చేసి డ్రగ్స్ తీసుకొచ్చింది ఈమెనె అని పోలీసులు స్పష్టం చేశారు.

## పూరి భాండాగారంలోనికి ప్రవేశం



(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఆ 'రహస్య గది' లోపల భాండాగారానికి పాములు కాపలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగిన ప్రచారాన్ని ఆయన

తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని, వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపునకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతామూర్తుల ఆభరణాలు, విలువైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి అరవింద పాధ మాట్లాడుతూ అవుటర్ ట్రెజరీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణం లోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లు వెల్లడిరచారు. ఇదిలా ఉండగా పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ఆదివారంతో ముగియడంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శనులతో కలిసి స్వామి శ్రీ క్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్ తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహుడా యాత్రగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ యాత్ర కొనసాగుతోంది. దాదాపు 8లక్షల మంది భక్తులు పాల్గొంటారనే అంచనాలతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆదివాసీ... అధికారిణితో సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తానని తనపై బురదచల్లే వారిని వదిలి పెట్టబోనని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో నిర్వహించిన విరీడియా సమావేశంలో విజయసాయి రెడ్డి మాట్లాడారు. ఆదివాసీ ఆడబిడ్డను బజారుకీడ్చి నా వ్యక్తిత్వంపై కుట్ర పన్నారు. గత మూడు రోజులుగా ట్రోల్ చేశారు. ఆరోపణలు చేసే ముందు వివరణ తీసుకోవాలి. అలా చేయకుండా అవాస్తవాలు టెలికాస్ట్ చేయడం ఘోర తప్పిదం. వారితో ఎలా క్షమాపణలు చెప్పించాలో తెలుసు. ప్రతిపక్షంలో ఉన్నారు. ఏం చేస్తారు అనుకోవద్దు. దీనిపై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడంతో పాటు ప్రైవేటు



బిల్లు పెడతా. ఎడిటర్స్ గిల్డ్, మహిళా కమిషన్, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. పరువు నష్టం దావా వేస్తా. గతంలో ప్రజాదర్బార్ నిర్వహించేవాడిని చాలా మంది తమ సమస్యలపై వచ్చి కలిసేవారు. అలా కలిస్తేనే సంబంధాలు అంటగడతారా తారతమ్యాలు లేవా వయసు తెలియదా సాయిరెడ్డి తండ్రిలాంటివారని స్వయంగా అధికారిని చెప్పింది. నేను కూడా త్వరలోనే నా సొంత విరీడియాను ప్రారంభిస్తా, ఇప్పటికే కాలయాపన చేశాను. మళ్లీ నిర్ణయం తీసుకున్నా. ఈసారి ఎవరు చెప్పినా వినేది లేదు. అందరి దుశ్చర్యలను ఎండగడతానని విజయసాయిరెడ్డి అన్నారు.

## రేషన్ కార్డు ఆధారంగా... రైతు రుణమాఫీ

(మొదటిపేజీ తరువాయి)

జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది.

అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రావిరీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎస్బీఐ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

## సచివాలయాన్ని... ముట్టడించిన బీసీ జన సభ

(మొదటిపేజీ తరువాయి)

డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగులు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హావిరీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్%-%1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గ పూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల ధృక్పథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్బంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండిరచారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు.

# నిజమైన రైతులకు అందని భరోసా

(మొదటిపేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రైతు భరోసాపై రైతులందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. వరంగల్ నుంచే రాహుల్ గాంధీ రైతు భరోసా హావిరీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతీ హావిరీని నెర వేరుస్తున్నామని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రైతు భరోసాపై ప్రతి ఒక్కరి సూచనలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఇచ్చిన హావిరీలపై మాట తప్పబోమన్నారు. నిరుద్యోగులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం రైతులన్నిండా ముంచిందననారు. గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్యే నిర్ణయాలు తీసుకుందన్నారు. నిరుద్యోగుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించా రు. అర్హులకే రైతు రైతు భరోసా పథకం వర్తిస్తుంద న్నారు. తమ ప్రభుత్వం ఓపెన్ మైండ్ గా ఉంటుందని గత ప్రభుత్వం అనర్హులకు రైతు బంధు ఇచ్చిందననారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు న్యాయం జరగలేదన్నా రు. ఇకపోతే ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా పథకం అవగాహన సదస్సుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక మైన హావిరీలను నెరవేర్చిందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం కాబట్టి, ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటా మన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామన్నారు. అడ్డగోలుగా వాటిని దుర్వినియోగం చేయమని తెలిపారు. రైతు భరోసా సదస్సుకు మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ 12 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఎంపీ రైతు సంఘ నాయకులు హాజరయ్యారు. రైతు భరోసా విధివిధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించారు. రైతుబంధులో తప్పులు జరిగాయని మంత్రి సీతక్క అన్నారు. నిజానికి వ్యవసాయం చేసిన రైతులకు కాకుండా పట్టాలు ఉన్న వారికి మాత్రమే రైతు బందు గతంలో ఇచ్చారన్నారు. రు. 40 ఏళ్ల క్రితం భూములు అమ్ముకొని పేరు మారక పోవడంతో సాగు చేసే రైతులకు పెట్టుబడి రాలేదన్నా రు. ఈ సదస్సులో గతంలో జరిగిన లోపాలను సరిచేసి నిజమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల వార్షిక బ్రహ్మోత్సవాలలో సోమవారం ద్రౌపది శ్రీకృష్ణుడు అర్జునుడు గజమాలతో అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి మంగళ వాయిద్యాలతో మేళ తాళాలతో నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సబ్ టెంపుల్ ఇన్చార్జ్ లక్ష్మయ్య దుర్గ ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జూలై 15 (నిఘా న్యూస్):*

## కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ హర్షణీయం




**పెబ్బేరు, జూలై 15 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని తాటి,ఈత చెట్లు ఎక్కి కళ్ళు గీసే గీత కార్మికుల రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేయడం హర్షణీయమని గౌడ సంఘం నాయకులు అన్నారు.ఈ సందర్భంగా సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గౌడ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం అందించే కిట్లలో తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్,లెగ్ లూప్ వంటి పరికరాలను అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి గీత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,రామన్ గౌడ్,సురేందర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,రామన్ గౌడ్,బస్వరాజ్ గౌడ్,బీచుపల్లి గౌడ్,రాజ గౌడ్, కృష్ణ గౌడ్,శ్యాంసుందర్ గౌడ్,కాటమోని వెంకటన్న గౌడ్, భాస్కర్ గౌడ్, వి.కృష్ణగౌడ్ ట్రైలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో అన్నదానం




**వేములవాడ, జులై 15 (నిఘా న్యూస్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నార్థులకు పేదలకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు తోట లహరి, మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం కావాలని కోరారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎదండి రాజు, తోట రాము తోట రాజేష్, తోట శ్రీకాంత్ బాల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మై వేములవాడ ట్రస్ట్ నిత్యాన్నదానం



**వేములవాడ, జులై 15 (నిఘా న్యూస్):** మై వేములవాడ ట్రస్ట్ కు దాతలు అందించిన సహకారంతో రాజన్న ఆలయం సమీపంలో నివసిస్తున్న పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, పాత సంతోష్, డాక్టర్.కళా అశోక్, నక్క వేణు, చల్లా సత్తయ్య, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్, జోర్రిగల మల్లేశం, నాగుల దేవదాస్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించిన జెడ్ సి




**అంబర్ పేట్, జూలై 15 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఎన్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ లు సోమవారం అంబర్ పేట సర్కిల్లో పర్యటించారు. సర్కిల్ పరిధిలోని గోల్నాక కమల నగర్ లో ఎస్ డబ్ల్యూ డ్రైన్ ను పరిశీలించిన జోనల్ కమిషనర్ సిల్ట్ ను తొలగించి వరద నీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జోనల్ కమిషనర్ అంబర్ పేట్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించారు. స్విమ్మింగ్ పూల్ ను శుభ్రంగా ఉంచాలని, పాడైపోయిన టాయిలెట్స్, షవర్స్ కు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. నల్లకుంట నరసింహ బస్తీలో అధికారులు తొలగించిన జీవిపి పాయింట్ ను జోనల్ కమిషనర్ సందర్శించారు.

# జిల్లా ఎస్పీగా కెవిఎం రెడ్డి బాధ్యతలు



**శ్రీకాకుళం, జూలై 15 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే.వీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ ఎస్పీ చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.సోమవారం జిల్లా ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. ముందుగా అర్చకులు వేద మంత్రాల మధ్య బాధ్యతలు చేపట్టారు.ఈ క్రమంలో అదనపు ఎస్పీలు జి.ప్రేమ్ కాజల్, వి.ఉమామహేశ్వర రావు, అదనపు ఎస్పీ డి.గంగాధర్, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పోలీసు అసోసియేషన్ సభ్యులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందచేసారు. అనంతరం అదనపు ఎస్పీలు,డిఎస్పి లతో కాసేపు జిల్లా పరిస్థితులపై సమీక్షించారు.జిల్లా ఎస్పీ కే.వీ.మహేశ్వర్ రెడ్డి 2019 ఐపీఎస్ బ్యాచ్ నకు చెందిన పోలీస్ అధికారి.ఆయన శిక్షణ కాలం అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు ఏఎస్పి గాను, (ఆపరేషన్స్) ఓఎస్డి గా రంపచోడ వరంలో విధులు నిర్వహించి, సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి శ కె.పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర డీజీపి ద్వారకా తిరుమల రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ,జిల్లాలో క్రైమ్ అగైన్స్ట్ ఉమెన్,మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తాము అని తెలియచేశారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి క్రయ విక్రయాలు, అక్రమ రవాణా అరికట్టే చర్యలు చేపడతాం అని చెప్పారు. పోలీస్ యంత్రాంగంపై జిల్లా ప్రజలకు నమ్మకం కలిగేలా పోలీసు సేవలు అందిస్తాము, సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తాము, జిల్లాపై పూర్తి అవగాహన చేసికొని నేర నియంత్రణ చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. మీడియా మిత్రులు సంపూర్ణ సహకారం అందించి అసాంఘిక కార్యకలాపాల వివరాలను అందిస్తారని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటు లో ఉండి ప్రజా సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించి, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను అని తెలిపారు.

# యాదవ మహాసభ, పామర్రు నూతన కార్యవర్గం



**పామర్రు, జూలై 15 (నిఘా న్యూస్):** పామర్రు నియోజకవర్గం సర్వసభ్య సమావేశంలో యాదవ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. అఖిల భారత యాదవ మహాసభ విజయవాడ జోన్ జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో జోనల్ అధ్యక్షులు పి యం కొండయ్య యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అంగడాల పూర్ణచంద్రరావు యాదవ్ పర్యవేక్షణలో నూతన కమిటీ ఏర్పాటైనది. ఈ కమిటీలో అధ్యక్షులు గౌరుపర్తి నాగబాబు యాదవ్ (యాదవ పురం పామర్రు), ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ నాగ సురేష్ యాదవ్ (కపిలేశ్వరపురం), ఉపాధ్యక్షులు కొలుసు సుధాకర్ యాదవ్ (కారకంపాడు), జనరల్ సెక్రెటరీ భీమన బోయిన కొండలరావు యాదవ్(కారకంపాడు), కోశాధికారి వీర్ల మద్దిరామయ్య యాదవ్ (అవురిపూడి), జాయింట్ సెక్రటరీ లోయ వెంకటేశ్వరరావు యాదవ్( ఐలూరు) ఆర్గనైజర్ సెక్రెటరీ డొక్కు వెంకటేశ్వరరావు యాదవ్(వెంకటేశ్వరరావు యాదవ్(వెంకట్, కారకంపాడు), కార్యవర్గ సభ్యులు గొల్ల వినయ్ కుమార్ యాదవ్ (కపిలేశ్వరపురం) జొన్నలగడ్డ నాగేశ్వరరావు యాదవ్ (పెదమద్దాలి) కుందేటి తిరుమల వంశీ యాదవ్( కురుమద్దాలి) పెద్దిబోయిన శ్రీనివాసరావు యాదవ్ (కొమరవోలు) గౌరుపర్తి రవి కుమార్ యాదవ్(వెంట్రప్రగడ), వీరు కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. ముసుబోయిన సారధి యాదవ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వీర్ల శ్రీరామ్ యాదవ్ నాయకులు కొల్లా రాజా యాదవ్, తోటకూర ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# బోనాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ మల్లేశం



**చిలుకానగర్, జూలై 15 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బోనాల పండుగను పురస్కరించుకొని సోమవారం ఉప్పల్ నియోజకవర్గం లోని అమ్మవారి ఆలయాలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత తో కలిసి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుందని, ఈసారి ఆలయాలకు ఇచ్చే చెక్కులు బోనాల పండుగకు ముందుగానే వచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కంటే పది పర్సెంట్ ఎక్కువ ఆలయాలకు డబ్బులు కేటాయించిందని అన్నారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ ఈసారి బోనాల పండుగను బ్యాండ్ బాజాలు సౌండ్ సిస్టంతో వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఈవో భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు ఏదుల కొండల్ రెడ్డి చేర్యాల శ్రీనివాస్ మాస శేఖర్, నియోజకవర్గంలోని ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పీర్ల పండుగలో ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే సతీమణి



**శ్రీకాళహస్తి, జూలై 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పానకల్ దర్గా వీధిలో హజరత్ జిమ్లేష పీర్ దర్గా వద్ద సాంప్రదాయంగా వస్తున్న పీర్ల పండుగలో భాగంగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పీర్ల ఊరేగింపు జరిగే కార్యక్రమంలో ప్రత్యేక ఫాతిహా పూజలు చేసి స్వామివారికి నైవేద్యంగా పానకం, షర్బత్ దర్గాలో చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ పీర్లను దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మత సామరస్యానికి ప్రతీక గా ఇక్కడ అందరూ కలిసి మెలిసి ఉండడం చూస్తుంటే చాలా సంతోషం కలుగుతుందని అలాగే ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. తదుపరి అక్కడ ఉన్న భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు దర్గా సయ్యద్ బాబా ఫరీద్ వారి ఆధ్వర్యంలో దర్గా ఉరుసు కమిటీ పర్యవేక్షణలో ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు కన్వీనర్ ఎంఎస్ జమ్రుద్ బాదుషా గరికపాటి రమేష్ బాబు గుమ్మల్ల రాజేశ్వరరావు రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షాకీర్ అలీ బిసి సెల్ అధ్యక్షులు 32 వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులు రెడ్డి పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేక్ షఫీ రేణుక దేవి సుమతి 32వ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ షఫీ రూకేష్ కుమారి షేక్ ఖాదర్ షేక్ అస్మత్ మహమ్మద్ అన్సర్ కాలేశా మధురెడ్డి రహీం ఖాన్ తిరుపతి ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు షేక్ జిమ్లేష షాహి అమీన్ కుప్పారావు ఉదయ భాస్కర్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## 14 కోట్లతో నీటి సరఫరా పనులు ప్రారంభం



**వేములవాడ, జులై 15 (నిఘా న్యూస్):** సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బాలనగర్ లో అమృత్ 2.0 లో భాగంగా రూపాయల 14 కోట్ల నిధులతో నీటి సరఫరా పథకానికి ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ మాధవితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు,నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ఉప్పల్ బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు




**ఉప్పల్, జూలై 15 (నిఘా న్యూస్):** మెగా డీఎస్సీ, గ్రూప్ -2,గ్రూప్ -3 పోస్టులు పెంచి, పరీక్షలు వాయిదా వేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన,ఉద్యమ నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ను సచివాలయం ముట్టడి లో భాగంగా సోమవారం ఉదయం వారి నివాసం లో ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. బి ఆర్ ఐ ఎస్ వి రాష్ట్ర నాయకులు పడాల సతీష్,చిల్కానగర్ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావ్,రామంతాపూర్ నాయకులు బోసాని పవన్ కుమార్, వేముల పరమేష్, తిరుమలేశ్, యువజన నాయకులు కల్వల సంతోష్ ముదిరాజ్, పాలమాకుల సురేష్,సీత రాజు యాదవ్, పొట్ట వినోద్ కుమార్, పొట్టోలు రాజు, పత్తిపాక శంకర్ లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పిట్టల నరేష్ మాట్లాడుతూ నిర్బంధాల ద్వారా ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచి పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## ప్లే స్కూల్ ను తలదన్నేలా అంగన్వాడి కేంద్రాలు

### కౌన్సిలర్ పిసరి బాలమణి



**కుత్బుల్లాపూర్, జూలై 15 (నిఘా న్యూస్):** దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ అంగన్వాడీ కేంద్రం లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాలమణి మాట్లాడుతూ ప్రైవేట్ గా ప్లే స్కూల్ ఏర్పాటు చేసి అధిక ఫీజులు వసులు చేసి పట్టి పీడిస్తున్న కమర్షియల్ విద్యా వ్యవస్థ గురి కాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్లకు పంపించడం వల్ల నైపుణ్యం గల టీచర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తున్న పౌష్టికాహారం వినియోగించు కోని మహిళలు గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలబాలికలు తీసుకోవడం వలన ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. నూతనంగా చేరిన పిల్లలకు అన్న ప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి శ్రీధర్ అంగన్వాడీ సూపర్ వైసర్ కే రేణుక టీచర్స్ కే.సరిత డి.లలిత బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పేడులో పేరెంటింగ్ స్కిల్ పై శిక్షణ




**శ్రీకాళహస్తి, జూలై 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఏర్పేడు గ్రామంలో సోమవారం ఎస్ ఓ ఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం ఆధ్వర్యంలో పేరెంటింగ్ స్కిల్ పై శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించ బడినటు వంటిది.ఈకార్యక్రమానికిమానసిక వైద్య నిపుణులు డాక్టర్.ఎన్బిసుధాకర్ రెడ్డిముఖ్య వక్తగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పిల్లల వయస్సు ఆధారంగా వారి అభివృద్ధికి ఆచరణాత్మక మార్గదర్శకాలు పిల్లలతో సరైన సంభాషణ వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులకువారిపిల్లల పెంపకం పట్ల మరింతవిశ్వాసంఇవ్వడంలోముఖ్యపాత్రపోషిస్తుంది. ఈ కార్యక్రమంలో అక్కుర్తి అక్కుర్తి ఎస్టి కాలనీ అబ్బాపట్లపల్లి ఊరందురు ఎస్సీ కాలనీ, పంగురు, మెలచ్చూరు యల్లంపల్లి అరుంధతివాడ, చిన్నన్నపేట, ముద్దమూడి తదితర గ్రామాల నుంచి మహిళలు పాల్గొనడం జరిగినది. పాల్గొన్న వారు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందని, పిల్లల పెంపకంలో మరింతసమర్ధవంతంగావ్యవహరించడానికి కొత్త రీతులను నేర్చుకున్నామని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం లోకేషన్ ఇంచార్జ్ సత్యనారాయణ, సిబ్బంది మునిరత్నం, ఆనిమేటర్లు పాల్గొన్నారు.



మొహర్రం పండుగను నల్లకుంట బజాజ్ ఎలక్ట్రికల్ లైన్ లో ఏర్పాటుచేసిన పీర్లకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృతను ప్రత్యేక పూజలు నిర్వహించి దట్టీల సమర్పించారు.

*-నల్లకుంట, జూలై 15 (నిఘా న్యూస్):*

## మొహర్రం పూజలు నిర్వహించిన పద్మావతి రెడ్డి



**గోల్నాక, జూలై 15 (నిఘా న్యూస్):** మొహర్రం సంతాప దినాలను అంబర్ పేట్ న్యూ అంబేద్కర్ నగర్ లోని పంజే ఆషీర్ ఖానాలో ఏర్పాటుచేసిన పీర్లకు మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి దట్టీల సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంజే ఆషీర్ ఖానా ముతావలి యూసుఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మేయర్ కు శుభాకాంక్షల వెల్లువ



**మేడ్చల్, జూలై 15 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ప్రమాణ స్వీకారం అనంతరం పదవి భాధ్యతలు స్వీకరించనున్న తోటకూర అజయ్ ని శాలువాతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ పెంజర్ల స్వామి యాదవ్,కౌడే మహేష్ కురుమ,బత్తుల మధుకర్ యాదవ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ కురుమ,గుండ్ల పోచంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి(బబ్లూ), రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కాను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**నిర్మల్/భైంసా, జూలై 15 (నిఘా న్యూస్):** నుండి మండల కేంద్రమైన లోకేశ్వరం కు అక్రమంగా మోటార్ సైకిల్ పై తరలిస్తున్న గుట్కా ప్యాకెట్ల ను ఎస్ ఐ సఖి నాయక్,వారి సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిషేధించబడిన గుట్కా ప్యాకెట్లను భైంసా పట్టణానికి చెందిన అబ్దుల్ నయీం అనే వ్యక్తి పుస్పూర్ గ్రామ శివారులో పట్టుకొని అతని వద్ద నుండి దాదాపు రూపాయలు 25 వేల విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నిషేధిత గుట్కాను ఎవరైనా అమ్మితే వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



వన మహోత్సవం లో పాల్గొని హరితహారం మొక్కలు నాటిన ఎంపీడీవో ఎస్ కాలప్ప నాటిన మొక్కను చూసుకోవలసిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై కూడా ఉంటుందని ఎంపీడీవో ఎస్ కాలప్ప ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

*-కోయిలకొండ, జూలై 15 (నిఘా న్యూస్):*

# గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి





### మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే బొజ్జుకు వినతి పత్రం గల్ఫ్ జే ఏ సి నాయకులు.

**ముస్తాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్ లో ఐదు వందల కోట్లు కేటాయించాలని గల్ఫ్ జెఏసి బృందం సోమవారం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లను వేరు వేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ జేఏసీ అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాట్లాడుతూ గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం 'గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ బోర్డు) ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) ప్రవేశపెట్టాలని మంత్రుని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,గల్ఫ్ సంఘాల నాయకులు దొనికెని క్రిష్ణ, మంద భీంరెడ్డి, గంగుల మురళీధర్ రెడ్డి, తదితరులు గల్ఫ్ జెఏసి బృందం ఉన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి స్పష్టమైన జీవో విడుదల చేయాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన వారి గురించి సమగ్ర సర్వే చేయించాలని, రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ధర్మేందర్ తెలియజేశారు.

# రహదారి గుంతలను పూడ్చిన అధికారులు






### ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి

**ఉప్పల్, జూలై 15 (నిఘా న్యూస్):** ఆదివారం భారీగా కురిసిన వర్షం వల్ల ఉప్పల్- వరంగల్ కు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా గుంతల మయంగా మారి వాహనదారులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు వివిధ శాఖ అధికారులు రోడ్డుకి ఇరువైపులా అసంపూర్తి పనుల వల్ల కలుగుతున్న ఇబ్బందులను అన్ని ఇన్ని కావు. విషయాన్ని గ్రహించిన ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి స్వయంగా ఉప్పల్ చౌరస్తా నుండి నల్ల చెరువు కట్ట వరకు రోడ్డుకి ఇరువైపులా పడ్డ గుంతలను అధికారుల సమన్వయంతో దగ్గరుండి పర్యవేక్షించి పూర్తి చేయించారు. ముఖ్యంగా వీటి కమాన్, ఏషియన్ మాల్ రోడ్డుకిరువైపులా పడ్డావు పెద్ద గుంతలను పూడ్చి వేయించారు. వివిధ శాఖ అధికారులు పనులు పూర్తయిన గుంతలు పూడ్చకపోవడంతో వాటిని గుర్తించి అధికారుల సమన్వయంతో ఆయా గుంతల్ని పూడ్చివేశారు. గుంతలు పూడ్చడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగడం లేదు సాఫీగా వాహనాలు వెళ్లిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి, సీఐ సూర్య నాయక్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, మున్సిపల్ ఈఈ నాగేందర్ నాయక్, జలమండలితోపాటు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.


# హనుమంతునికి 1008 బిందెల నీటితో జలాభిషేకం



**కంగ్టి, జూలై 15 (నిఘా న్యూస్):** కంగ్టి గ్రామం అంతా సంపూర్ణంగా బందు నిర్వహించి స్థానిక హనుమాన్ గుడిలో 1008 నిండు బిందెలతో విట్టలేశ్వర్ మందిరం నుండి హనుమాన్ మందిరానికి మోసుకొచ్చి వేదపండితులు మంత్రాలతో జలాభిషేకం చేశారు. ఇలా చేస్తేవర్షం పడుతుందని ఇక్కడి భక్తుల నంమకం అనంతరం అన్నదానం నిర్వహించారు. వర్షాలు పడక పంటలు ఎండుతున్నపుడు ఇలాచేస్తే వర్షం పడుతుంది. ఇప్పుడు ఇక్కడి పంటల పరిస్థితి ఎండలకు నేలవాలిన పత్తి షోయ లాంటి మొక్కలు ఏంతకాలం వానల కోసం వేచి చూసినా వర్షాలు రా, రైతులు సాగు చేసే సమయం దాటిపోతుందని వరుణుడిపై భారం వేసి జూన్ మొదటి వారంలోనే విత్తనాలను విత్తారు. విత్తనాలు విత్తిన తర్వాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. దీనికి తోడుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. విత్తిన విత్తనాలు మాడి పోవడంతో కొన్నిచోట్ల రైతులు రెండవ సారి పత్తి షోయ విత్తనాలను విత్తారు. అప్పుడప్పుడు వర్షాలు కురిసినా పంటలకు పెద్దగా లాభం జరగలేదు. దీంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది. వర్షాల కోసం స్థానిక హనుమాన్ దేవాలయంలో గ్రామస్థులు కలిసి 1008 నిండు బిందెలతో జలబిశేకం నిర్వహించారు.

# గర్భం దాల్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలి

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.ఆశిత సింగ్, డాక్టర్.సుష్మిత



**వికారాబాద్, జులై 15 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం, డాక్టర్లు సూచించిన వైద్య పరీక్షలు చేయించుకుంటే గర్భనిర్ధారణ నిర్ధారించడం జరుగుతుందని ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ ఆశితా సింగ్, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సుష్మిత వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెలా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు 3డవ నెల నుండి ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రక్త పరీక్షలలో భాగంగా హిమోగ్లోబిన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ చేయడం జరుగుతుందని వెల్లడించారు. 4వ నెలలో టి. టి. సూది ఇవ్వడం జరుగుతుందని, ఐరన్, కాల్షియం, బి.కాంప్లెక్స్ మాత్రులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మాత్రలు వినియోగించడం వలన పెరుగుతున్న పిండానికి, తల్లి ఆరోగ్యానికి దోహదపడతాయని వివరించారు. ప్రసవనంతరం సైతం ఆరు నెలల వరకు ఈ మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. 5వ నెలలో టిఫా స్కానింగ్ చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు. తద్వారా పిండం ఆరోగ్యం తెలుసుకోవడం సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. పిండంలో లోపాలు ఉంటే పిండానికి తొలగించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. 7వ నెలలో ఓరల్ గ్లూకోస్ టాలరెన్స్ టెస్ట్ చేయవలసి వస్తుందని వివరించారు. దీంతో మధుమేహ వ్యాధి ఉందా లేదా అనేది నిర్ధారించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. 7వ, 9వ నెలలో గ్రోత్ స్కాన్ తప్పనిసరి చేయించవలసి ఉంటుందని పేర్కొన్నారు .7వ నెల నుంచి, 9వ నెల వరకు గర్భిణీ స్త్రీలు నెలకు రెండు సార్లు ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. 9వ నెలలో వారానికోసారి చొప్పున, ప్రసవం అయ్యేంతవరకు ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం తప్పనిసరి అని సూచించారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సలహాలు పాటించి గర్భిణీ స్త్రీలందరూ పండంటి శిశువులను జన్మనిస్తారని ఆకాంక్షించారు.



రామంతపూర్ డివిజన్ లో బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు.

*-రామంతాపూర్, జూలై 15 (నిఘా న్యూస్):*

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**నారాయణపేట, జూలై 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ఊట్కూర్ ఎడవల్లి అవు సలోన్ పాలి గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను కూడా తనిఖీ చేశారు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో పాటు ఊట్కూర్ మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ చంద్రశేఖర్



**బండ్లగూడ జాగీర్, జులై 15 (నిఘా న్యూస్):** బండగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు ఇందిరమ్మ కాలనీలో 34 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఇందిరమ్మ కాలనీలో రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, గ్రహించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మేరకు అక్కడి ప్రజలు స్థానిక ఎమ్మెల్యే మేయర్ డిప్యూటీ మేయర్ కమిషనర్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ప్రెసిడెంట్ ధర్నాడ లక్ష్మణ్ కృష్ణసాగర్ అజ్జు భాయ్ రామ్ రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



**విద్యానగర్, జూలై 15 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువు ప్రాధాన్యతను తెలియ చేస్తూ నేడు శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి నోట్ బుక్స్ ని, విద్యా నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్త అందచేశారు. వారు మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎన్నో కష్టా నష్టాలను ఓర్చుకుని పిల్లలను చదివిస్తున్నారని బాగా చదువుకుని మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. సంస్థ అధ్యక్షురాలు మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ ఉన్న విద్యార్థులకు తమ వంతు చేయూత ఇస్తామని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువుపై దృష్టి పెడుతున్నామని, ప్రభుత్వ పాఠశాల ల్లో గత సంవత్సరం దాదాపు 800 కు పైగా పుస్తకాలు వితరణ చేసినట్లు సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యా రాణి తెలిపారు. ఈ సంవత్సరం పిల్లల చదువుకై సాధ్యమైనంత సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి పద్మ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు ప్రమాద ఘటనపై వివరాలు కోరిన మంత్రి




**శ్రీకాళహస్తి, జూలై 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రహదారి ప్రమాదం గురించి రీజనల్ జెటిసి బసిరెడ్డి ద్వారా వివరాలు తెలుసుకొని, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదము జరగడానికి గల కారణాలను తెలపాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో జేటిసి బసి రెడ్డి, శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర నాయుడు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదం గురించి రీజనల్ జేటిసి బసి రెడ్డి మాట్లాడుతూ డ్రైవరు అతి వేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన ప్రమాదము జరిగినట్లు తెలుస్తోందని తెలిపారు. మంత్రి విజయవాడ నుండి ఈ ప్రమాదాన్ని గురించి విచారించారని, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడపడం, రహదారి నియమాలు పాటించక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహన డ్రైవర్లు వాహనము నడిపేటప్పుడు రహదారి నియమ నిభందనలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



**ధర్మపురి, జూలై 15 (నిఘా న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం సోమవారం ధర్మారం మండలంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జరుగుతున్నటువంటి వివిధ అభివృద్ధి పనులను ఏ.ఈ పి.ఆర్ రాజశేఖర్ తో కలిసి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. మరియు మధ్యహ్న భోజన పథకంలో భాగంగా భోజన,వసతి విషయాలపై విద్యార్థులను మరియు ప్రిన్సిపాల్ దీనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ గ్రామంలో జరుగుతున్నటు వంటి సానిటేషన్ పనులను పర్యవేక్షించి గ్రామ ప్రజలతో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి ఎంపీడీఓ అవగాహన కల్పించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి మహేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత ఆశా కార్యకర్తలు అంగన్ వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలో ఫొటో కోసం బిజెపి నిరసన

### కేంద్రమంత్రి సంజయ్ ఫోటో మరచిన అధికారులు

### మండల జనరల్ సెక్రెటరీ భాద నరేష్



**ముస్తాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గత శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఫ్లెక్సీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటో లేకుండా ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల జనరల్ సెక్రెటరీ బాద నరేష్ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి నుండి అంచలంచెలుగా కేంద్ర మంత్రిగా ఎదిగిన బలహీన వర్గాలకు చెందిన బండి సంజయ్ ని అధికారులు అవమానించడం దారుణమని పేర్కొన్నారు. తహసిల్దార్ సురేష్ స్పందిస్తూ ఫ్లెక్సీలో ఫోటో లేకపోవడం తమ తప్పిదమని, ఇకముందు ఇలాంటి పునరావృతం కానివ్వమని బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మండల అధ్యక్షులు వెంకన్న, మండల బీజేవైఎం అధ్యక్షులు జనార్ధన్, ఉపాధ్యక్షులు కళ్యాణ్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసరావు రమేష్ రెడ్డి, బాల్ రెడ్డి ,కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ, రమేష్ ఎల్లం శ్రీను, రమేష్ మహేష్, రంజిత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్ లో అంగన్వాడీల ర్యాలీ




**వరంగల్, జూలై 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 40వ డివిజన్ లో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ తమ పిల్లలను చిన్నతనంలోని అంగన్వాడీ కేంద్రంల లో చేర్పించినట్లయితే విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ ఆహారపు అలవాటు కలిగి ఉంటారని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కరీమాబాద్ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో జరిగిన అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ మరుపల్ల రవి ర్యాలీని ప్రారంభించి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడినారు అంగన్వాడీ కేంద్రాలలో ఎల్కేజీ యూకేజీ నర్సరీ క్లాసులు ఏర్పాటు చేసి భోదన చేస్తున్నందున తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు బీద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కరీమాబాద్ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు బాలింతలకు గర్భిణి స్త్రీలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం డాక్టర్లచే పరీక్షలు నిర్వహించబడి తగిన మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు క్రీడా పోటీలు



**రాజేంద్రనగర్, జూలై 15 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ డిపోలో జూలై నెలకు సంబంధించి లక్షే లక్ష్యం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉద్యోగుల మనో వికాసాన్ని పెంపొందించ డానికి ఉద్యోగులలో పోటీ తత్వాన్ని పెంచడానికి 100 మీటర్ల రన్నింగ్ 400 మీటర్ల ఫాస్ట్ వాకింగ్,మ్యూజికల్ చైర్ బాస్కెట్ బాల్ మెహెంది కాంపిటీషన్ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందనీ డిపో మేనేజర్ శ్రీనాథ్ తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనాథ్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని శారీరక అలసటను మర్చిపోయి తిరిగి ఉత్తేజితమవుతామని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ ఎస్.టి.ఐ,సుశీల తో కలిసి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి డిపో మేనేజర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వెలువర్తిలో సిపిఎం పోరుబాట

### మురికి కాలువల్లో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలి




**వలిగొండ, జూలై 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో వెలువర్తి రోడ్డు నుండి పాత ఎమ్మార్వో కార్యాలయం వెళ్లే దారిలో మురుగు కాలువలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని కాల్వకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను వెంటనే తొలగించి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఏరియాలో సర్వే నిర్వహించారు. వెల్వర్తి రోడ్డు నుండి పాత ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న మురుగు కాలువ పూర్తిగా చెత్తా చెదారంతో నిండిపోయిందని ఈ కాల్వకు ఇరువైపులా చెట్లు పెరిగి దోమలు మురుగునీటి వాసన ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని చెట్లు చెదారాలను తొలగించాలని బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి దోమలు పెరగడానికి అవకాశం ఉందని దీంతో అక్కడ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు వీటిపై దృష్టి పెట్టి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, నరేందర్, కవిత, యాకమ్మ, సురేష్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో శానిటేషన్ డ్రైవ్ వారోత్సవం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సుస్మిత



**ధర్మపురి, జూలై 15 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ వారోత్సవాలలో భాగంగా ధర్మారం మండలంలోని అన్ని గ్రామాలలో స్పెషల్ డ్రైవ్, శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, వైద్య అధికారుల సహకారంతో గ్రామస్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, అన్ని గ్రామాలలో బృందాలుగా ఏర్పడి వాడవాడలా తిరుగుతూ, ప్రతి ఇంటికి వెళ్లి డ్రై డే కార్యక్రమం నిర్వహించి, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా డ్రమ్ములు, కుళాయిలు, పూల కుండీలు,ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు,వాటర్ ట్యాంకులు, కూలర్లు తదితర వాటిలోని నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. నీటి నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ ఆయిల్ వేయాలని,దోమలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జ్వరం,దగ్గు,జలుబు తదితర వ్యాధి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు బయటకు వెళ్లినట్లయితే దోమలు కుట్టకుండా నిండు చొక్కాలు, పొడవాటి కుర్తాలు ధరించాలని,కాళ్లు,చేతులకు కొబ్బరి నూనె రాసుకోవాలని కోరారు. దోమల నియంత్రణకు ఇంటి ఆవరణలో పొగ పెట్టుకోవాలని, కిటికీలకు జాలీలు, దోమతెరలు వాడాలని సూచించారు. గ్రామాలలో ఏర్పడిన ప్రత్యేక బృందాలు ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# అక్షిత్ ను సన్మానించిన లయన్స్




**వరంగల్, జులై 15 (నిఘా న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఇటీవల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గెలుపొందిన డామేరుప్పుల. అక్షిత్ ను వారి స్వగృహంలో ఘనంగా శాలువా, పూల మొక్కతో సన్మానించారు. అక్షిత్ వరంగల్ నగరంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. అక్షిత్ తండ్రి డా.మేరుప్పుల దేవేందర్ కాకతీయ యూనివర్సిటీ ఏరియాలో ఎస్ ఐ విధులు నిర్వహిస్తున్నారు. అక్షిత్ తల్లి గృహిణిగా ఉంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ అధ్యక్షులు లయన్ శేర్ల. అనిల్ కుమార్ మాట్లాడుతూ అక్షిత్ ను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించడం ద్వారా ఇంత అద్భుతమైన అవార్డు దక్కిందని చెప్పారు. కావున నేటి సమాజంలో ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. పేరెంట్స్, పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలే తప్ప, పిల్లలను మానసికంగా ఇబ్బందులకు గురి చేయకూడదని చెప్పారు. పిల్లలను స్వేచ్ఛగా ఉంచాలి. పిల్లల పరంగా ఎలాంటి షరతులు విధించకూడదు. ప్రతి ఒక్క తల్లిదండ్రి పిల్లలతో కనీసం ప్రతిరోజు రెండు గంటల సమయం కేటాయించి వారి బాగోగులు తెలుసుకోవాలి. ప్రతి తల్లిదండ్రి పిల్లలను తమ యొక్క కుటుంబ సభ్యులతో మమేకం అయ్యే విధంగా పెంచాలి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వ్యారియర్ సెక్రటరీ లయన్ కందికొండ కుమార స్వామి, కోశాధికారి లయన్ సత్యనారాయణ డాక్టర్ ఆకారపు రాజగోపాల్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి



### డాక్టర్.ప్రత్యూష

**హైదరాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ప్రత్యూష వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు సూచించారు. సీతాఫలమండి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రత్యూష అధ్యక్షతన ఉపాధ్యాయులతో, అంగన్వాడీ టీచర్లతో, ఆరోగ్య కార్యకర్తలతో, ఆశా కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు సంక్రమిస్తాయి. కావున తమ తమ పాఠశాలలో, తమ తమ అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్య సిబ్బందికి సంప్రదించాలని టీచర్లతో కోరారు. తద్వారా వైద్య సిబ్బంది ప్రాథమిక వైద్య సేవలలో భాగంగా జ్వర లక్షణాలు ఉన్నవారికి రక్తనమునాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించడం జరుగుతుందని వివరించారు. తద్వారా జ్వరం ఉన్న విషయం స్పష్టంగా తెలిసిపోతుందని తెలిపారు. వ్యాధి నిర్ధారణను అనుసరించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. వర్షాకాలంలో వైరల్ ఫీవర్ సంక్రమించే అవకాశం అధికంగా ఉందని వెల్లడించారు. ఆరోగ్య సిబ్బంది ఫీవర్ సర్వే సైతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలతో సీజనల్ వ్యాధుల ప్రభావం ఉండదని భరోసా కల్పించారు. వర్షాకాలంలో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని అన్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, బోధకాలు వ్యాధి, తదితర వ్యాధులు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా కలుషిత ఆహారంతో, కలుషిత నీరు త్రాగడం వలన సాధారణంగా అతి సార వ్యాధి సంక్రమిస్తుందని వెల్లడించారు. వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా చూసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీరు త్రాగడం ఉత్తమమని వెల్లడించారు. ఎప్పటికప్పుడు వండిన వేడివేడి భోజనం భుజించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో అందరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## డెంగ్యూ నివారణపై విద్యార్థులకు అవగాహన



**అంబర్ పేట్, జూలై 15 (నిఘాన్యూస్):** డెంగ్యూ నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిహెచ్ఎంసి అధికారులు అంబర్ పేట నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదేశానుసారం డిప్యూటీ కమీషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతల ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది నియోజకవర్గంలోని 37 పాఠశాలలు, 11 కళాశాలలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డెంగ్యూను ఆరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమలను నివారించటానికి చేపట్టాల్సిన చర్యలు, ఫ్రైడే-డ్రైడే మీద అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట సర్కిల్ ఎంటమాలజీ ఏఈ అంబికా, సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్, ఈఎస్ఎలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన హోంగార్డు సంఘం నేత



**హైదరాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన జితేందర్ ను రాష్ట్ర హోంగార్డ్స్ సంఘం సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్వాల్ దయానంద్, ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, ఆర్గనైజ్ సెక్రెటరీ మహమ్మద్ చాంద్ పాషా, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని గుర్తించేందుకు జాగిలాలతో తనిఖీలు



**వేములవాడ, జులై 15 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో వేములవాడ పట్టణ పరిధిలోని బస్టాండ్, పాన్ షాప్ లు, కిరణ షాప్, మొదలగు ప్రాంతల్లో తనిఖీలు చేపట్టడం జరిగిందని టౌన్ సిఐ వీరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ సి.ఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, జిల్లాలో వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

## పెండింగ్ సమస్యలపై కలెక్టర్ సమీక్ష



**విశాఖపట్నం, జూలై 15 (నిఘా న్యూస్):** విశాఖ జిల్లాలో పెండింగ్ సమస్యలపై కలెక్టర్ హరేంద్రప్రసాద్ సోమవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ శాఖల ప్రగతి కారుణ్య నియామకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యలను సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ పాల్గొన్నారు.

## దుర్షేడ్ లో అమ్మబాట అంగన్వాడి బాట ర్యాలీ



**కరీంనగర్ రూరల్, జూలై 15 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ గ్రామంలో అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో అమ్మబాట కార్యక్రమం నిర్వహించారు. అమ్మ బాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల పిల్లలు, తల్లులతో అమ్మ బాట అంగన్ వాడి బాట ర్యాలీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పేర్లు నమోదు చేయించండి. వారి భవితకు పునాది వెయ్యండి. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు జానకిదేవి, సిఎ టి.విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బి.పద్మశ్రీ, ఇ.రాజేశ్వరి, ఆశ వర్కర్లు జి.లక్ష్మి, కె.సరోజన తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దమ్మపేట మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పానుగంటి సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబ సభ్యులులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ సిబ్బంది బాలకృష్ణ, కళ్యాణ్ గౌడ్ రాధాకృష్ణ, గంగయ్య, నాగబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

*-దమ్మపేట, జూలై 15 (నిఘా న్యూస్):*

## సాయి బాలాజీ హెూమ్స్ అధ్యక్షునిగా రాము గౌడ్



**బాలాపూర్, జూలై 15 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ హెూమ్స్ ఫేస్ 2 అధ్యక్షునిగా బద్దం రాము గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో బ్యాలెట్ పద్ధతి ద్వారా ఓటింగ్ నిర్వహించగా బద్దం రాము గౌడ్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సాయి బాలాజీ హెూమ్స్ పేస్2 కాలనీవాసులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు ఎల్లవేళల అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి కొరకు పని చేస్తానని, కాలనీలోని ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి ఇంటింటికి మొక్కల పంపిణి

### మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ





**రాజేంద్రనగర్, జూలై 15 (నిఘా న్యూస్):** నార్సింగి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటింటికి మొక్కలను పంపిణి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ అన్నారు. ఈ మేరకు వజ్రోత్సవ వనమహెూత్సవం పురస్కరించుకుని కౌన్సిల్ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశమై మొక్కల పంపిణింపై చర్చించడం జరిగిందన్నారు. నేటి నుండి అన్ని వార్డులో మొక్కలను పంపిణి చేయాలని అలాగే ఏవేన్యు మీడియన్ ప్లాంటేషన్ లను చేపట్టాలని వార్డు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు చైర్మన్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ్ గోపాల్ మున్సిపల్ కమిషనర్ డిఈ, ఏఈ, టిపిఎస్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మొగిలిపాకలో పీర్ల కొట్టం పునర్నిర్మాణం




**వలిగొండ, జూలై 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో పీర్ల కొట్టం పునర్నిర్మాణనికి సహకరించిన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ని శాలువాతో సన్మానం చేసిన కృతజ్ఞతలు తెలిపిన మొహరం కమిటీ సభ్యులు.

## మున్నూరు కాపు వసతి గృహానికి విరాళాలు



**బాసర, జూలై 15 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ సమీపంలో చేపడుతున్న మున్నూరు కాపు వసతిగృహం, నిత్యాన్నదాన సత్రం కొరకు విరాళాలు సేకరిస్తున్నారు. సోమవారం నిజామాబాద్ కు చెందిన గడ్డం సునీత రూ.1, 01, 116, డిచ్పల్లికి కి చెందిన శ్రీనిత రూ.1, 01, 116 చెక్కును విరాళంగా ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు రాళ్ళ రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సాదానంద్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలు కోసం ఉద్యమం

**రామడుగు, జూలై 15 (నిఘా న్యూస్):** పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. రామడుగు మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభావం రోజురోజుకు తగ్గిపోతుందని అందుకు నిదర్శనమే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సొంతంగా బిజెపి అధికారంలోకి రాకపోవడమని, ఎన్డీఏ కూటమి పక్షాల మద్దతుతో మాత్రమే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుటుంబ పాలన జరిగిందని, అన్ని సంక్షేమ పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం లాంటి అనేక వైఫల్యాలను దృష్టిలో పెట్టుకొని శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి గెలిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచి పోయిందని, అయినప్పటికీ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడం లేదని, అన్ని ప్రభుత్వ రంగ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం అని చెప్పుతూనే ఇప్పటికీ ప్రజలకు రేషన్ కార్డులు జారీ చేయలేదని, ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి ఇంకా అమలు చేయడం లేదని, ఉచిత కరెంటు అందిరికీ ఇవ్వడం లేదని, రైతుల భూ సమస్యలు పరిష్కరించడం లేదని, రైతు ఋణ మాఫీ చేస్తామని కాలం గడుపుతున్నారే తప్ప అమలు పరచడం లేదని ఇలా అనేక హామీలు అమలు చేయడానికి ప్రభుత్వం



కాలయాపన చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరచి ఉద్యమాలకు సిద్ధం కాక తప్పదని హెచ్చరించారు. మండలంలో సీపీఐ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా గ్రామాల్లో తిరిగి పనిచేయాలని, పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాలల్లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం అధికారుల వద్దకు తీసుకువెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికంగా సర్పంచ్ లను, ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలను కైవసం చేసుకుందుకు ముమ్మరంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకుమల్ల సమ్మయ్య మండల కార్యదర్శి గోడిశాల తిరుపతి గౌడ్, మౌలానా నాయకులు ఎగుర్ల మల్లేశం, మచ్చ నర్సయ్య, రాజన్న,రవీందర్, రాజేశం కానుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ పై ఆరోపణలు తగదు



**పాలకుర్తి, జూలై 15 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం లో నూతనంగా ఏర్పాటు చేసిన పాలకుర్తి ప్రెస్ క్లబ్ జనం హితం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గూడూరు లెనిన్, చెరిపెల్లి అశోక్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాలకుర్తి ప్రెస్ క్లబ్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాళ్ళ పద్ధతి మార్చుకోకపోతే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అదేవిదంగా వివిధ ప్రభుత్వ యంత్రాంగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై వారి పనితీరుపై, పర్యవేక్షణ కోసం వెళ్ళిన సందర్భంలో కొంతమంది యజమాన్యాలు కావాలని తమను బెదిరింపులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పాలకుర్తిలో కొంతమంది వ్యక్తులు సంస్థలు పాలకుర్తి ప్రెస్ క్లబ్ పేరుతో నకిలీ జర్నలిస్టులు చలామణి అవుతున్నారని, నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని, పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వ ఆమోదిదంతో గుర్తింపు పొందిన పత్రికలలో చానల్లో పనిచేసే వారే ఉన్నారని స్పష్టం చేశారు. పాలకుర్తి ప్రెస్ క్లబ్ పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు, ఈ సమావేశంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాసంపల్లి నాగన్న, ఉపాధ్యక్షులు బండిపెల్లి మధు, గజ్జి సంతోష్ కుమార్, గాదెపాక కిరణ్, అబ్బోజ్ యాక స్వామి,కొత్తకొండ శ్రీనివాస్, వన్నాల ధనుంజయ్, తాడూరి రమేష్, కోల రాము, కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలో.. రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి



### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**మధిర, జులై 15 (నిఘా న్యూస్):** రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం మధిరలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామ నర్సయ్య, మందా సైదులు జిల్లా కమిటీ నాయకులు ఎస్ కె మీరా, మద్దినేని బసవయ్య, ఓట్ల శంకర్రావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

### అధికారులకు ఎమ్మెల్యే తూడి ఆదేశాలు



**పెబ్బేరు, జూలై 15 (నిఘా న్యూస్):** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్‌లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన ఫోన్లో మాట్లాడుతూ వర్షాలపై తగు సూచనలు, చేశారు. మరో మూడు, నాలుగు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని ఎక్కడ కూడా ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో పాత ఇండ్లల్లో,మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా గ్రామాలు, పట్టణాలలో పారిశు ద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఎలాంటి సమస్యలు తలెత్తిన తనతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## వలిగొండలో అమ్మ మాట అంగన్వాడి బాట




**వలిగొండ, జూలై 15 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రం 3లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంబటి సువర్ణ, బోద్ర బోయిన శారద ఏఎన్ఎం వినోద మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కొరకు బడి మాని వేసిన పిల్లలను చదివించడం వారిని పాఠశాలకు పోయేటట్లు చేయడం రెండు సంవత్సరాలు మొదలుకొని రెండున్నర సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడికి వచ్చేటట్లు చేయడం ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపేటట్లు చేయడం మన కర్తవ్యం అని అన్నారు. గర్భవం బాలింతలు 0-3 పిల్లలకు, 3-6 పిల్లలు పూర్తి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తీసుకునేటట్లు చేయటం అంగన్వాడి కేంద్రం లో పేరు నమోదు చేసుకొని అంగన్వాడి టీచర్ కు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, ఎంపీహెచ్ఏ జె వినోద, వి సుస్మిత, టీచర్లు సువర్ణ శారద ఆశా కార్యకర్తలు కృష్ణవేణి సూర్య కళ ఆయాలు ఆగమ్మ వెంకటేశ్వరమ్మ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మేయర్ కు అభినందనలు



**మేడ్చల్, జులై 15 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ ను మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహెూత్సవానికి తరలివెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కబ్జాలను అడ్డుకుంటే...

# తప్పుడు కేసులు పెట్టించిన తహసీల్దార్

- సంఘిగూడ ప్రభుత్వ భూమి మింగిన బిఆర్ఎస్ నేతలు
- కబ్జాలకు నుండి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి
- రంగారెడ్డి జిల్లా బిజేపీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి





**శంషాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి కొందరు బిఆర్ఎస్ నేతలు కబ్జా చేశారనీ ఆ భూమిని తక్షణమే పరిరక్షించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ గ్రామ పంచాయితీ సంఘీగూడ సర్వే నంబర్ 118లో 7 ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమిని కొంత మంది అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్ కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆఫీసర్ భూపాల్ రెడ్డిని కోరిన బిజెపి శ్రేణులు. ఈ మేరకు ఆయన ఛాంబర్ లో మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తొకల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు, అంజన్ కుమార్ గౌడ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,మహ లింగం, వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంషాబాద్ మండలం సంఘిగూడ సర్వే నంబర్ 118,లో ఉన్న 7.28 గుంటల ప్రభుత్వ భూమిని కొంతమంది బిఆర్ఎస్ లీడర్లు ఫ్లాట్స్ గా ఏర్పాటుచేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.తక్షణమే స్పందించి అడిషనల్ కలెక్టర్ తగిన చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈ సందర్భంగా విన్నవించడం జరిగిందన్నారు. అబ్బర్వ్ చేసిన బిఆర్ఎస్ నాయకులను వదిలిపెట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని చూసిన బిజెపి నాయకులపై కేసులు పెట్టారనీ వాపోయారు. కబ్జా చేసిన బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై బిజెపి నేతలపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజస మన్నారు. అబ్బర్వ్ చేసిన భూమిలో పెన్సింగ్,కడీలు ప్రహరీ గోడలను వెంటనే తొలగించి పరిరక్షించాలని. అలాగే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన బిఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు. అలాగే బిజెపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన ఎమ్మార్వో ఆర్ఐ లపై చర్యలు తీసుకోవాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## కూరగాయల మార్కెట్ అధ్యక్షునిగా సుభాష్ రెడ్డి



**శంషాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** శంషాబాద్ కూరగాయల మార్కెట్ ఏ కమిటీ అధ్యక్షునిగా ఎన్.సుభాష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కొనమొల్ల దేవేందర్ ఉపాధ్యక్షులుగా జి.బి.సంజీవరావు కార్యదర్శిగా శివశంకర్ కోశాధికారిగా మేకల సిద్ధులు, సలహా దారులుగా సతీష్ రెడ్డి ఎం.రత్నం,ఆర్.మల్లేష్ కృష్ణారెడ్డి బుగ్గయ్య యాదగిరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు ఎన్.సుభాష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కొనమొల్ల దేవేందర్ లు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటుమన్నారు. కమిటీ సభ్యులతో కలసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతమన్నారు. కమిటి బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## మెదడు వాపు వ్యాధి నివారణపై శిక్షణ

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్



**వికారాబాద్, జులై 15 (నిఘా న్యూస్):** మెదడు వాపు వ్యాధిని అనుసరించి జిల్లా పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లకు, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అధ్యక్షతన, జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బుచ్చి బాబు తో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సంబంధిత అధికారి, (డబ్ల్యూ హెచ్ ఓ) డాక్టర్ మురారి జె.ఈ.వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను వివరించారు.

## చిలుకానగర్ లో కత్తిపోటు

**ఉప్పల్, జూలై 15 (నిఘా న్యూస్):** చిలు కానగర్ లో ప్రశాంత్ అనే వ్యక్తిపై జానకి రాములు అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసుల కథనం ప్రకారం.. ప్రశాంత్ సతీమణి చెల్లెలు(మరదలు) లత, జానకి రాములుతో నల్గొండ లో ఆరు నెలలుగా సహజీవనం కొనసాగించింది.లతకి భర్త చనిపోవడం, జానకి రాములుకు బార్య చనిపోవడం జరిగింది. ఒక నెల క్రిందట లత,జానకి రాములు గొడవపడి విడిపోయారు. లత తన సోదరి ఇంటికి వెళ్ళిపోయింది. జానకి రాములు నల్గొండ నుండి ఉప్పల్ ప్రాంతంలోని చిలకానగర్ కి షిఫ్ట్ అయ్యాడు. లతకి సంబంధించిన వస్తువులు జానకి రాములు వద్ద ఉన్నాయి.వస్తువులు తీసుకు వెళ్ళడంకోసం లత తన ఇద్దరు సిస్టర్స్ ని, ఒక సిస్టర్ హస్బెండ్ ప్రశాంత్, నలుగురు కలిసి చిలకానగర్ కి జానకి రాములు ఇంటి వద్దకి వచ్చారు.జానకి రాములుతో ప్రశాంత్ కి వస్తుల విషయంలో గొడవ జరిగింది.. కత్తితో ప్రశాంత్ తలపై, జానకీ రాములు దాడి చేయడంతో తలకి గాయం అయింది. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో లత పిర్యాదు మేరకు జానకి రాములుపై కేసు నమోదు చేశారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు



**పెద్దపెల్లి, జులై 15 (నిఘా న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ ఎ సి), మరియు తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఈ కుట్టు మిషన్లు అందించారు. ఈ శిక్షణ మహిళలకు ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుపెద్దపల్లి శాసనసభ్యులు రమేష్ తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుశిక్షణ పొందిన మహిళలు ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు. కుట్టు మిషన్లతో పాటు, తమ జీవితంలో ఈ శిక్షణ ఎలా మార్పు తెచ్చిందో వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు స్వయం ఉపాధి సృష్టించుకోవడంతో పాటు, తమ కుటుంబాలను ఆర్థికంగా సహాయం చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముధోల్ బస్టాండ్ లో చిమ్మ చీకట్లు



**ముధోల్, జూలై 15 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని అంధకారంలో ముధోల్ బస్టాండ్ చిమ్మని చీకటిలో మహిళలు పిల్లలు కెసిఆర్ ప్రభుత్వంలో కింద మీద వర్షం పడిన కరెంటు పోలేదు కానీ ఇప్పుడు మనం ప్రత్యేకంగా చూస్తున్నాం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఎందరో రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి వస్తుంది ఏమో అనిపిస్తుంది. అప్పుడప్పుడు ఇలాంటి విచిత్రమైన దృశ్యాలు చూడడంతో ఇదేనా ప్రజా పాలన ఎక్కడ చూసినా ఇది కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి అన్నదాత కళ్ళల్లో కన్నీరు ముధోల్ బస్టాండ్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు.

# తన స్వలాభం కోసమే పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జూలై 15 (నిఘా న్యూస్):** నాలుగు సార్లు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజయం సాధించి తన స్వలాభం కోసమే పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గ ప్రజలకు ఏలాంటి సమాధానం ఇస్తారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లలో కార్తీక్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు శంషాబాద్ మండలంలోని ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ప్రకాష్ గౌడ్ రేవంత్ రెడ్డి తో ఒప్పందం కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కార్తీక్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రకాష్ గౌడ్ తన స్వలాభం కోసమే కండువాలు మార్చడం జరుగుతుందని ఎద్దేవా చేశారు.నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారడం జరుగుతుందని కార్యకర్తలు ప్రజలకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను పక్కాగా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జులై 15 (నిఘా న్యూస్):** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అది కారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశం మదిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరీ దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికా రులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్ లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించి. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు.తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివసిస్తున్న గోపోజు సురేష్ వికలాంగుల కోటా కుటుంబ పోషన, జీవనోపాధి కోసం కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అధ్వానంగా తల్లాడ నర్సరీ...

# మొక్కలు పెంచడంలో అధికారుల నిర్లక్ష్యం..

### మొక్కలు నాటే సమయంలో కనిపించని వైనం..



**తల్లాడ, జూలై 15 (నిఘా న్యూస్):** తల్లాడ మేజర్ పంచాయతీ నర్సరీ అధ్వానంగా తయారయింది. జూన్ లో మొక్కలతో కళకళ డాల్సిన నర్సరీ మొక్కలు లేక మోడులతో వెలవెల పోతుంది. జులైలో వనం మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే సమయం ఆసన్నమైనప్పటికీ అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటివరకు మండల కేంద్రమైన తల్లాడలోనే మొక్కలు నాటే పరిస్థితి లేదు. అసలు నర్సరీని అధికారులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. వర్షపు నీరు వస్తే చుట్టుపక్కల నీరు చేరి చెత్తాచెదారాలతో దుర్గంధం వెదజల్లుతుంది. నర్సరీలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. వన మహోత్సవంలో భాగంగా ఇటీవల సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి తల్లాడ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ మొక్కలు కూడా తల్లాడ నర్సరీ నుండి కాకుండా ఎక్కడివో అప్పటికప్పుడు తీసుకొచ్చి వేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సరీలో ఎండ, కోతులు రక్షణకు షెడ్డు చుట్టూ క్లాత్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అవి అసంపూర్తిగా వదిలేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతులమీదుగా సత్తుపల్లిలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలో మంత్రుల పర్యవేక్షణలో ఊరూరా మొక్కలు నాటించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మంత్రులు సత్తుపల్లి నియోజకవర్గంలో నాటినప్పటికీ ఆ నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలంలో మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. గతంలో ఈ నెలలో మొక్కలను ట్రాక్టర్ పై తీసుకువచ్చి ఒక్కో మనిషికి నాలుగు మొక్కలు చొప్పున పంపిణీ చేసిన అధికారులు ప్రస్తుతం ఉన్నప్పటికీ కూడా వారు ఏడాది మొక్కలు పెంచడంతోపాటు పంపిణీ చేయటంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకనైనా తీరు మార్చుకొని అధికారులు పనిచేయాలని, నేను పక్షంలో ఉన్నతాధికారులు ఈ మండలాధికారులపై చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం, జులై 15 (నిఘా న్యూస్):** తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలు ఉన్నత స్థితికి చేరుకోవాలని చదివిస్తుంటారని అలాంటి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం,ఎన్ఎస్పీ నగర్లోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలు చర్చించారు. బోధనలో రాజీ పడకుండా తీర్చిదిద్దాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ఇబ్బంది రానీయకుండా.. పరిష్కరిస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగెందర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కూర్మా రావు, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు మహేష్, కాకి శ్రీను, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ

### హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపెల్లి, జులై 15 (నిఘా న్యూస్):** గీత కార్మికులు తాటి ఈత చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు నిపుణులతో తయారు చేయించిన సేఫ్టీ కిట్లను కాటమయ్య రక్ష పేరుతో అందించారు. ఈ సదస్సులో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో గౌడ సోదరులు మంత్రి శ్రీధర్ బాబు ని ఘనంగా సన్మానించారు. సేఫ్టీ కిట్లను అందించినందుకు గీత కార్మికులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి లేకున్నా ప్రజాసేవనే లక్ష్యం

### గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న మాజీ సర్పంచ్ కోట దంపతులు



**మధిర, జులై 15 (నిఘా న్యూస్):** కొందరు పదవి ఉంటేనే ప్రజా సేవ చేస్తారు కొందరు పదవిలో ఉన్నప్పుడు పదవి కాలం అయిపోయినప్పుడు కూడా ప్రజా సేవ చేయాలనే ఆలోచన ఉన్నవారు అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన వారిలో దెందుకూరు మాజీ సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ దంపతులు ముందు వరసలో ఉంటారు. సర్పంచి పదవి కాలం అయిపోయి ఆరు నెలలు అవుతున్న గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తన సొంత ఖర్చులతో మాజీ సర్పంచ్ కోట విజయశాంతి వెంకటకృష్ణ దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రాంగణం, లోతట్టుగా ఉండటం చేత అక్కడ నీరు నిలబడి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు నడవటానికి ఇబ్బంది కరంగా మారింది. స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్ కోట దంపతులు స్కూల్ ప్రాంగణం అంతా చిన్న కంకరు తోలించి చదును చేయించారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోట దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దిబ్బగూడెం ఏజన్సీలో క్షుద్ర పూజల కలకలం



**అశ్వారావుపేట, జూలై 15 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం దిబ్బగూడెం ఏజన్సీ గ్రామంలో క్షుద్రపూజల కలకలం తో యూ గ్రామస్తులు భయాం దోళనలో వున్నారు. గ్రామంలో ఓ పామాయిల్ తోట పక్కన పెద్ద గోతిలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు ఉండటంతో గ్రామస్తులు ఒంటరిగా బయటకి వెళ్ళడానికి కూడా ఓ FC g జరుగుతూనే ఉండటం సహజమే కానీ ఈ సారి భూ తగాధాల నేపథ్యంలో ప్రత్యర్థుల కోసమే ఈ క్షద్రపూజలు చేసారన్న వార్త ఊరంతా గుప్పుమనడంతో మూడొందల మంది ఉన్న గ్రామం వణికిపోతోంది. రాత్రిపూట అత్యవసర సమయాల్లో కూడా బయటికి రావడానికి వెనకడుగు వేస్తున్నారు. ఇదంతా మూఢనమ్మకం అంటూ గ్రామంలో చదువుకున్న యువత ఎంత చెప్పినా కూడా గ్రామస్తులు పెడచెవిన పెడుతున్నారు.దీనిపై యంత్రాంగం వెంటనే దృష్టి పెట్టి ఇటువంటి మూఢనమ్మకాల పూజలు చేసే వారిపై చర్యలు తీసుకుని, మూఢనమ్మకాలపై అపోహలు పోయేలా కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని గ్రామ యువత కోరారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**వరంగల్, జులై 15 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ హై స్కూల్ గాదెపల్లి పాఠశాల యందు చదువుచున్న విద్యార్థులను ఎంపిక చేసిన ఎనిమిది మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ వరంగల్ ధర్మారం లోని కిరాణా షాప్ కాంప్లెక్స్ యందు సైకిల్స్ అందచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల యందు ఏర్పాటు చేసిన సమావేశము యందు పాఠశాల ఉపాధ్యాయ బృందం కమిటీ మెంబెర్స్ తల్లిదండ్రులు గ్రామస్థులు రోటరీ క్లబ్ వరంగల్ వారు ప్రభుత్వ పాఠశాల యందు చదివే విద్యార్థినులకు చేసిన సహాయ సహకారాలను అభినందించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ పాపిరెడ్డి, కృష్ణవేణి సంధ్యారాణి వినోద ,కుమారస్వామి సరళ, కవిత కమిటీ మెంబర్స్ రాధిక భవాని పాఠశాల శ్రేయోభిలాషులు భాస్కర్ రాజకుమార్ లింగమూర్తి, రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీలను ప్రోత్సహిస్తున్న అధికారులు

**అంబర్‌పేట్, జూలై 15(నిఘా న్యూస్):** హైదరాబాద్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధుల్లో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారుచేసి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సింథటిక్ కెమికల్స్ కలిపి నాణ్యతలేని అల్లం వెల్లుల్లితో అపరిశుభ్రమైన వాతావరణంలో పేస్టును తయారు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అఫ్జల్ గంజ్, సుల్తాన్ బజార్,అంబర్ పేట్, కాచిగూడ చిలుకలగూడా, వారాసిగూడ, లాలాపేట్ తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యాపారులు రహస్యంగా గోడౌన్ లను ఏర్పాటు చేసుకుని అక్కడ నకిలీ అల్లం వెల్లుల్లితో పేస్టును అక్రమంగా తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటి తయారీలో హానికరమైన రంగులను ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. నాణ్యతలేని మురిగిపోయిన అల్లం వెల్లుల్లిలో సింథటిక్ ఫుడ్ కలర్,గమ్ పౌడర్,సోడియం బెంజోయేట్ (నెఫ్రోటాక్సిక్ పదార్థం) ను కలిపి పేస్టును తయారు చేస్తున్నట్లు తెలిసింది. మృదుత్వం కోసం కెమికల్ పౌడర్ ను వా డ ం త ం న్న ట్ల తెలిసింది. ఈ విధంగా తయారుచేసిన నకిలీ అల్లం వెల్లుల్లి వేస్ట్ కు బ్రాండెడ్ పేర్లు పెట్టి వ్యాపారులు వీటిని కిరాణా షాపుల ద్వారా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యతలేని కెమికల్స్ ను కలిపి ఉన్న ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను తిని ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయమై ఈస్ట్ టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం ఉన్న నకిలీ అల్లం వెల్లుల్లి తయారుదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో అంబర్ పేట్, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నకిలీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు గత కొన్ని నెలలుగా అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లా అండ్ ఆర్డర్





పోలీస్ స్టేషన్ కు సంబంధించి పెట్రో కార్, బ్లూ కోట్స్ పోలీసులకు నకిలీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రాల గురించి సమాచారమిచ్చినా వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.



## బోడుప్పల్ మేయర్ గా తోటకూర అజయ్ బాధ్యతలు

### సంక్షేమం అభివృద్ధి మా ప్రధాన కర్తవ్యం

### కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**బోడుప్పల్, జులై 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేస్తాయని తెలిపారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్, కార్పొరేషన్, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ బీసీ సెల్, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం ఎదురు చూపులు



**నారాయణపేట, జూలై 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం బీద ప్రజలకు వృద్దులు బీడీ కార్మికులు చేనేత కార్మికులు ప్రతి నెల పంపిణీ చేసే పెన్షన్ జూలై 15 తేదీ వెళ్లిపోయిన చేతికి పింఛన్ అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న పెన్షన్ దారులు రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గంటల తరబడి పెన్షన్ పంపిణీ కోసం వేయి కనులతో ఎదురు చూస్తున్న రూ పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న వారు ప్రతినెల 5వ తేదీ వరకు పెన్షన్ అందజేయాలని ప్రభుత్వాన్ని పెన్షన్ దారులు కోరారు.

## శాలువాలు పూలదండలు తేవద్దండి

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం జూలై15 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇకపై తనను కలవడానికి నిమ్మాడ క్యాంపు కార్యాలయంకు వచ్చిన వారు పూల దండలు, శాలువాలు, పుష్పగుచ్చలు తీసుకురావొద్దని నాయకులు కార్యకర్తలకు ప్రజానీకానికి కోరారు.కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానమని పేర్కొన్నారు.అధిక సంఖ్యలో కలవడానికి వస్తున్నందున ప్రతీ ఒక్కరి సమస్యను వినడానికి సమయాభావం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని,ఇకపై ఇలాంటివి అనుమతించ బడవని తెలిపారు.

## సాగర్ లో మాన్‌సూన్ రెగట్టా పోటీలు ప్రారంభం

**హైదరాబాద్, జూలై 15 (నిఘా న్యూస్):** మాన్‌సూన్ రెగట్టా 15వ ఎడిషన్ టోర్నమెంట్ హుస్సేన్ సాగర్‌లో సోమవారం ఘనంగా మొదలైందని తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుహేమ్ షేక్ తెలిపారు. ఇంటర్నేషనల్ రేస్ ఆఫీసర్ శ్రీకాంత్ చతుర్వేది ఆధ్వర్యంలోని సంస్థ ఆరంభం నుంచి నిరంతరం దీన్ని పర్యవేక్షిస్తోందని తెలిపారు. తొలి రోజు మేఘావృత వాతావరణంలో పోటీలు జరిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో హుస్సేన్ సాగర్ జలాలు పరిశుభ్రంగా కనిపించినా మారుతున్న గాలులతో చాలా మంది సెయిలర్లు కఠిన సవాల్ ను ఎదుర్కొన్నట్లు తెలిపారు.



## అప్రెంటిషిప్ జాబ్ మేళా-24 గోడ ప్రతుల ఆవిష్కరణ



వరంగల్, జూలై 15 (నిఘా న్యూస్): డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్రం, స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్, ఆర్డిఎస్ డిఈ ఆధ్వర్యంలో ఈనెల 19 ఉదయం 10 గంటలకు అప్రెంటిషిప్ జాబ్ మేళా -2024 ను ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల, హనుమకొండ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ అప్రెంటిస్షిప్ జాబ్ మేళా కు 2021-22 విద్యా సంవత్సరం నుంచి 23-24 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశం కలదు. అప్రెంటిషిప్ జాబ్ మేళాలో ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ఎంపిక చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. అప్రెంటిషిప్ జాబ్ మేళాలో ఎంపికైన వారికి ఆర్ డి ఎస్ డి ఈ సంస్థ నెలకు ఏడు వేల స్టైఫండ్ అప్రెంటిస్షిప్ కాలం పూర్తయ్యే వరకు చెల్లిస్తారు. ఈ అప్రెంటిస్షిప్ జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు రెండు జతల బయోడేటాలను, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను, ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి, ఆధార్ కార్డ్ విద్యార్హతలకు సంబంధించిన రెండు సెట్ల జిరాక్స్లు తీసుకొని అప్రెంటిషిప్ జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల, హనుమకొండ ప్రిన్సిపాల్ బెడుదం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల హనుమకొండ రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.దివాకర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎస్. శ్రీనివాస్, అధ్యాపకులు ఎం. విష్ణుకాంత్, ఎం.రాజేంద్రప్రసాద్, పి.విజయకుమార్, ఏ.దిలీప్,ఖాదర్ బాబా, డి .రవి,చౌహన్, మహేందర్, జయపాల్,భిక్షం పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

**వేములవాడ, జులై 15 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై వేములవాడ రాజన్న ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ వినోద్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ఈ శ్రావణ మాసంలో బ్రేక్ దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. రాజన్న గుడి చెరువులో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో రూ. 32 కోట్ల అంచనాలతో 96 గదులు నిర్మించనున్నామని, ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణంలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రెండు కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రూ. 30 లక్షలతో రాజన్న ఆలయం



సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీర్చిదిద్ద నున్నామని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, రామేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్ అండ్ బీ ఏఈ సతీష్, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుండి... అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం

**విశాఖపట్నం, జూలై 15 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ నుంచి అన్నా క్యాంటీన్ ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.నర్సీపట్నంలో అన్నా క్యాంటీన్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత పనులపై




నర్సీపట్నం వచ్చేవారు తక్కువ ఖర్చుతో అన్నా క్యాంటీన్ లో భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

## కాలుష్యపు కాసారంగా ఉప్పల్ నల్ల చెరువు



### నురగ దుర్వాసనతో అవస్థలు పడుతున్న జనం

**ఉప్పల్, జూలై 15(నిఘా న్యూస్):** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. లక్షలు వెచ్చిస్తున్నామని అధికారులు పేర్కొన్నప్పటికిని, అవేవీ కార్యరూపం దాల్చడం లేదు. ఉప్పల్ నల్లచెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వేయిస్తున్నారు. తీవ్రదుర్గంధం దోమల బెడద అధికమవుతున్నప్పటికిని ఎంటమాలాజీ అధికారులు చర్యలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ఫలితం శూన్యం. ఉప్పల్ నల్ల చెరువు నిండి అలుగు పోస్తున్న క్రమంలో తెల్లటి నురగ గాలి వచ్చినప్పుడు రోడ్డుపై వెళ్తున్న వాహనదారులపై పడుతుండంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వైద్యులు, స్థానికులు పేర్కొన్నారు. కెమికల్ వాటర్, దుర్వాసనతో తెల్లటి నురగ కళ్ళలో పడితే కళ్ళకు ప్రమాదం అని స్థానికులు అంటున్నారు. చెరువు మొత్తం గుర్రపు డెక్క తో నిండిపోయి ఉంది. నల్లచెరువు కట్టపై ఉన్న రోడ్డుపై వెళ్తున్న జనం దుర్వాసనతో తీవ్ర అవస్థల పాలవుతున్నారు. తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు.



## దిబ్బగూడెం ఏజన్సీలో క్షుద్ర పూజల కలకలం

**అశ్వారావుపేట, జూలై 15 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం దిబ్బగూడెం ఏజన్సీ గ్రామంలో క్షుద్రపూజల కలకలం తో గ్రామస్తులు భయాందోళనలో వున్నారు. గ్రామంలో ఓ పామాయిల్ తోట పక్కన పెద్ద గోతిలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళు ఉండటంతో గ్రామస్తులు ఒంటరిగా బయటకి వెళ్ళడానికి కూడా భయపడుతున్నారు. ఏజన్సీ ప్రాంతంలో మూఢనమ్మకాలతో ఇలాంటి పూజలు జరుగుతూనే ఉండటం సహజమే కానీ ఈ సారి భూ తగాధాల నేపథ్యంలో ప్రత్యర్థుల కోసమే ఈ క్షుద్రపూజలు చేసారన్న వార్త ఊరంతా గుప్పుమనడంతో మూడొందల మంది ఉన్న గ్రామం వణికిపోతోంది. రాత్రిపూట అత్యవసర సమయాల్లో కూడా బయటికి రావడానికి వెనకడుగు వేస్తున్నారు. ఇదంతా మూఢనమ్మకం అంటూ గ్రామంలో చదువుకున్న యువత ఎంత చెప్పినా కూడా గ్రామస్తులు పెడచెవిన పెడుతున్నారు.దీనిపై యంత్రాంగం వెంటనే దృష్టి పెట్టి ఇటువంటి మూఢనమ్మకాల పూజలు చేసే వారిపై చర్యలు తీసుకుని, మూఢనమ్మకాలపై అపోహలు పోయేలా కళాజాత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని గ్రామ యువత కోరారు.

## లిఫ్ట్ కేబుల్ తెగి వ్యక్తి మృతి

### ఆదిత్య ఫార్చున్ హైట్స్ లో విషాదం

**మియాపూర్, జులై 15 (నిఘా న్యూస్):** నిర్మాణంలో ఉన్న భవనంలో ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం హఫీజ్ పేట్ మంజీర రోడ్డులో ఆదిత్య ఫార్చున్ హైట్స్ పేరుతో హై రైస్ బిల్డింగ్ నిర్మిస్తున్నారు. అదే కంపెనీలో ఉప్పల లక్ష్మీనారాయణ (56) సైట్ ఇంజనీర్ గా 10 సం రాలుగా పనిచేస్తున్నాడు. స్థానిక గచ్చిబౌలిలోని అంజనారులో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం నిర్మాణంలో ఉన్న భవనంపైకి లక్ష్మీనారాయణ పనిమీద వెళ్ళాడు. అయితే ఈ క్రమంలో 9వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు లిఫ్ట్ కేబుల్ తెగి కింద పడడంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.ఇద్దరికికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఉదయ్ కంపెనీ నిర్లక్ష్యం వల్లే తన తండ్రి మృతి చెందాడని పోలీసులు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com